కథ

# ఆ ఒక్కడు

డా॥ఎ. చంద్రశేఖరరావు

(2010 మార్చి రెండవవారంలో ఏదో ఒక తేదీ. హెడ్ మాస్టర్ గది)

నావల్లకాదండి. నేనీ పని చెయ్యలేను.

అలాగనకండి హెచ్.ఎమ్.గారూ. మీరు చెయ్యగలరు. నాకా నమ్మకం వుంది. ఈ ఒక్క రిక్వెస్టు కాదనకండి.

నాచేతిలో ఏం వుందండి. మీ అబ్బాయి బాగా రాస్తే ఫస్టుక్లాసులో పాసవుతాడు.

ఫస్టుక్లాసులో ఎలాగైనా పాసవుతాడు. మీ స్కూలుకి మంచి పేరుంది. ఇక్కడ చదివిన వాళ్లలో డెబ్బైశాతం ఫస్టుక్లాసేగదా. మరి మీ తాపత్రయం దేనికి?

మదలానికి ఫస్టురావాలి.

అంటే మీవాడికి ఆరు సంవత్సరాల ఐ.ఐ.టిలో సీటురావాలి.

తమరు సూక్ష్మగ్రాహులు. విషయాన్ని ఇట్టే పసిగట్టేశారు.

కష్టపడి చదవమనండి. తెలివైనవాడే కదా! అదృష్టం బాగుంటే మీరనుకొన్నట్టు ఫస్టు రేంకే రావచ్చు. ఎవరి అదృష్టం!

మీ అదృష్టమే. డబ్బులు మిగులుతున్నాయి కదా!

అందుకే నేనొచ్చింది. తమరు ఏదోవిధంగా వాడికి మండల ఫస్టు తెప్పించాలి.

చెప్పాను కదా! నా చేతిలో ఏంవుంది చెప్పండి.

మీ చేతిలో అదృష్ట రేఖవుంది. మీరు తలచుకొంటే ఏమైనా చెయ్యగలరు.

ఏమైనా చెయ్యగలనా? మిమ్మల్ని ఇక్కడనుండి పంపించీగలనా?

మీరు తలచుకొంటే అదెంతపని.

ఇంతకీ నన్నేంచెయ్యమన్నారు?

అంతా మీచేతిలోనే వుంది. మీరు వేసే అంకెలోనే వుంది.

అంటే?

మావాడి రూమ్‌కి మంచివాచర్ని వెయ్యాలి.

అంతా మంచివాళ్లే. ఒక్కడు తప్ప.

ఆ ఒక్కడినే వెయ్యొద్దన్నది.

అదెలా సాధ్యం?

తమరు తలచుకొంటే అసాధ్యం అన్నది లేదు.

సరే! ఆలోచిస్తాను. కాని అతన్ని ఏరూములో వేసినా అరూములో పిల్లల పరీక్షలు గోవిందా! స్లిప్పు పట్టుకొన్నాడంటే బుక్‌చెయ్యకుండా వదలడు. వాడెవడనిగూడ చూడడు. కనికరం లేదు. డ్యూటీ అంటాడు.

పిల్లలు ఊరుకున్నారా? పలపలచగా నాలుగు వడ్డించీలేదా?

క్లాసులో పాఠంబాగా చెప్తాడు. ట్యూషన్లు చెప్పడు. ఎక్స్ట్రా క్లాసులు తీసుకొంటాడు. అతనంటే పిల్లలకి అభిమానం. అతనివల్ల మాక్కూడా ఇబ్బందిగానే వుంది. రిజల్టు పడిపోతుంది. దేనికీ లొంగడు.

ఎంతకీ లొంగడా?

ప్రయత్నంచేసి చూశాను. లాభంలేదు. ఏదో ఒకటి చెయ్యాలి.

చేద్దాం. తమరు సెలవియ్యండి. ఏం చెప్తే అది చేస్తాను.

మీరు అలాగే అంటారులెండి!

హెడ్ మాస్టరుగారు అలిగినట్టున్నారు? ఈ బిల్డింగు డబ్బులు నాకింకా అందలేదు. తమరు నాకు చాలా కోపరేట్ చేశారు. ఇంజనీరు ఏదీ తేల్చాడు. తిప్పుతున్నాడు.

దానికీ దీనికీ లంకె వేస్తున్నారా?

అబ్బే! అది అదే! ఇది ఇదే! తమరి విషయం నాకు తెలీదా? దేనినీ పండింగులో పెట్టరు. టకీటకీమని తేల్చేస్తారు. అందుకే సిద్ధంగా...ఆగండాగండి.నేను ఇంటిలో టిఫిన్ చెయ్యకుండానే వచ్చేశాను. తొమ్మిది దాటితే బస్సులు ఖాళీగా వుండవు. సీటు దొరకదు. లక్ష్మీ! సార్!

ఎవరొచ్చారు?

ఇంకా ఎవరూ రాలేదుసార్. తొమ్మిదిన్నరైనా కాలేదు కదా!

సరే! నాకు టిఫిన్ తీసుకురా! ఫ్లాస్కు తీసుకెళ్లు. మూడు టీలు పోయించు. ఇదిగో ఇరవై. నువ్వు కూడ టిఫిన్ చెయ్. చిల్లరడబ్బులు మాత్రం తిరిగి ఇవ్వద్దు. తెలిసిందా!

సరే సార్. అలాగేసార్.

పరీక్షలలో మంచి రిజల్టు రావాలని ఎవరి ఏర్పాట్లు వాళ్లు చేస్తుంటారు. బాయిస్ హాస్టలు వర్డెన్ ఐదువేలిచ్చాడు. అలాగే గర్ల్స్ హాస్టలు మాట్రిన్ ఐదువేలిచ్చింది. దీనికోసం నేను రిస్కు తీసుకోవలసిన పనిలేదు. కొబ్బరి బొండాలు, టీలు, టిఫిన్లు, స్క్వాడులో వచ్చేవారికి అవసరమైతే భోజన ఏర్పాట్లు. అంతే.

అంతేనా?

అంతే అంటే అంతేకాదు. కొందరికి స్పెషల్ బొండాలు ఇవ్వాలి. భోజనానికి ఎపిటైజర్స్ కావాలంటారు కొందరు. మనకు అతిథులుగా వస్తున్నారంటే హోటలులో భోజనం దొరకకకాదు. నేను వాళ్లకోసం ప్రత్యేకంగా వండిస్తాను. ఇదంతా మామూలే. ఇందులో నాకు మిగిలిందేంలేదు. పేరు తప్ప.

సరే మీరు ఒకమాట చెప్పిన తరవాత నేను కాదంటానా? ఇదిగోండి.

నేనింకా చెప్పలేన్దే....మా పని జరగడం కష్టం. మీకు పెద్ద కాంపిటేషన్ వుంది. ఎస్.ఎస్.మాస్టరుగారుగూడ ఇదే ఆలోచనతో ఉన్నారు.

అతను నాకు బెస్టు ఫ్రెండు. అతనికి ద్రోహం చెయ్యలేను.

వాళ్లబ్బాయి శ్రీకాకుళంలో చదువుతున్నాడు కదా?

చదువు అక్కడే. పేరుమాత్రం మన స్కూలులోనే. పరీక్ష ఇక్కడే రాస్తాడు.

అన్యాయం.

మననోటంట అన్యాయం అన్న మాట రాకూడదు.

ఔనౌను. నేను అన్యాయం అయిపోతాను.

ఇద్దరికీ ఫస్టుర్యాంకులు రావుకదా!

ఎలాగొస్తాయి? ఫస్టు ఒక్కడే కదా! ఆ ఒక్కడూ మావాడే కావాలి.

అదే నాచేతిలో లేనిది. స్కూలుకి మంచి రిజల్టు తెప్పించగలను. ఇన్విజిలేటర్లను లోబరచుకోగలను. స్క్వాడుకు ఒక్కడు గూడ దొరక్కుండా చూసుకోగలరు. కాని ఆ ఒక్కడికి ఫస్టుర్యాంకు తెప్పించడం ఎలా సాధ్యం ఔతుంది. లోకల్ యు.పి.స్కూలు హెచ్చ.ఎమ్ గారి కొడుకుగూడ పరీక్షరాస్తున్నాడు. అతనికీ తన కొడుక్కే ఫస్టుర్యాంకు రావాలని ఆశ. పైసా ఖర్చులేకుండా ఐ.ఐ.ఐ.టి.లో చదువుకోవచ్చు. అమెరికా వెళిపోవచ్చు. డాలర్లు సంపాదించవచ్చు. ఈవేళ తమరు ఉన్న విషయం చక్కగా చెప్పారు.

ఇలాంటప్పుడు నానోటంట అబద్దాలురావు సర్పంచ్‌గారూ. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే. ఎవరన్నారు చెప్మా. ఎవరైతేనేం. దాచుకోకుండా నిజం చెప్పాడు. నేను జీతంకోసం పనిచేస్తున్నాను. మాస్టర్లూ అంతే. నెలజీతం ఒక్కరోజు ఆలశ్యమైతే ఎంత గొడవచేస్తారో చెప్పలేం. అందుకే నేనేదీ పెండిగులో పెట్టను. వాళ్ల సంక్షేమమే నా క్షేమం. నాదగ్గర డిలే వుండదు. వాళ్ల పార్మాలిటీస్ వాళ్లు చూసుకుంటారు. నాకే సంబంధంలేదు. నాజీతం నాకుండిపోతుందా? నా పెళ్లాం, నా పిల్లలు, వాళ్ళకోసమేగదా నా జీతం; నా జీవితం. మీ తాపత్రయం అంతా మీ అబ్బాయికోసమేగదా? మీకెంతలాభం మస్తుంది? చెప్పండి.

తెలీదు.

తెలీదా? మీకు తెలీదా?? పెద్ద కంట్రాక్టర్లు, లక్షల్లో వ్యాపారాలు చేస్తుంటారు, మీకు తెలీదా?? నన్ను చెప్పమన్నారా? కనీసం ఐదు లక్షలు. మీరు మీ అబ్బాయి చదువుకోసం చెయ్యవలసిన ఖర్చంతా మిగులేకదా? తరవాత అమెరికా వెళ్తాడు. డాలర్లు పంపిస్తాడు. తరవాత పెళ్లి. లక్షల కట్నం.

ఈరోజంతా తమకు ఒంట్లో బాగున్నట్టు లేదు. ఎక్కువగా మాట్లాడుతున్నారు.

ఈమధ్య బాగుండటం లేదండి. ఒళ్లంతా నొప్పులు. ఇంటిదగ్గర కుదరదు. పిల్లలుంటారు. అందుకే వేగం వచ్చేస్తువటాను. గాడ్ ఏంటి అలా చూస్తున్నారు. సిగరెట్ మానేశాను. పెదవులమీద రెండువేళ్లు పెట్టుకొంటేగాని ఆలోచన రాదు. గాడ్ ఈజ్ గ్రేట్ మీరు అదృష్టవంతులు సర్పంచ్‌గారూ. లోకంలో కొంతమందైనా నీతి నిజాయితీ గలవాళ్లు ఉబట్టే మనలాంటోలంతా క్షేమంగా వున్నారు. ఆ ఒక్క మాసటఉచాలు. అతను మన పాలిటి దైవం. అందుకే నీతిని నమ్ముకున్నవాళ్లంటే నాకు గౌరవం. అతను నన్ను విమర్శిన్నంటాడు. అవమానిస్తుంటాడు. చేతకానివాళ్లు అంతకంటే ఏం చెయ్యలేరని నాకు తెలుసు. ఒకరకంగా నాకు పబ్లిసిటీ ఇస్తున్నాడు. నా అభిమానులసంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది గాని తరగడంలేదు. మీ వనైపోతుంది. అతనిని ఫ్లయింగ్ స్క్వాడుకిపంపను. ఇప్పటి పరిస్థితి దృష్ట్యా అతను ఇక్కడ వుండడం అవసరం అని రాస్తాను. మీవాడున్న రూము తప్పించి మిగిలిన అన్నిరూములూ తిప్పుతుంటాను. ఎన్.ఎన్.మాస్టర్ని ఫ్లయింగ్ స్క్వాడులు వేయించేస్తాను. పరీక్షలన్నాళ్లే ఊరురూ తిరుగుతుంటాడు.

అలాగైతే....

ఆగండాగండి. కెమెరా కళ్లు నిఘా వేస్తున్నాయేమో చూసొస్తాను. ఈమధ్య మాటీచర్లు గేమ్సురూమ్‌లో పేకాటాడుతూ కెమెరా కంట్లో పడ్డారు. అలా తిరిగొస్తాను. కూర్చోండి............

లక్ష్మి ఇంకా రాలేదుకదా! కొంచెం టైం పడుతుంది. తనుగూడ టిఫిన్‌చేసి రావాలి కదా. ఈ నల్లబ్యాగు చూశారా ఇది పాపాలపుట్ట. ప్రస్తుతానికి దుంచండి.

సరే! ఇదెక్కడికి పోతుంది? నేను ఆలోచించేది ఆయస్.యస్. మాస్టరు గురించే. నా మీద దుష్ప్రచారం చేస్తాడేమో. నలుగురిలోను పలుకుబడి వున్నవాడు.

కౌన్సిలింగ్ వచ్చిన తరవాత ట్రాన్స్‌ఫర్ పవర్స్ మన చేతుల్లో లేకుండా పోయాయి. సెలవుల తరవాత చూడండి. పవర్సు అన్నీ మా చేతుల్లోనే వుంటాయి.

అంతపని చెయ్యక్కరలేదు. ఎవరి పాపాన వాళ్ళే పోతారు. మన పాపం కప్పుకోడానికి ఒక శాలువా చాలు. మీకు రాజకీయమైన పలుకుబడి వుంది.

మీరు వర్రీ కాకండి హెడ్ మాస్టరు గారూ. క్రిందనుండి ఆఫీసు లెవెల్లో మీరు చూసుకోండి.

ఫైలు రడీ చేశాను.బెస్ట్ టీచర్ ఎవార్డుకి కావలసినన్ని వున్నాయి. మరి ఫార్మాలిటీస్...

నేనే భరిస్తాను బాబూ! వస్తానండి. రిజల్టువచ్చిన తరవాత కలుసుకుంటాను.

# ఓటమి ముందు

## మాధవీ సనారా

పుస్తకం ముందు కూర్చుంటానా
బందురోజు ఆందోళన కారులొచ్చి
షట్టర్లను దింపించి
షాపుల్ని బలవంతంగా మూయించినట్లు
నిద్రగాళ్లొచ్చి
బలవంతంగా రెప్పల మీద బైఠాయింస్తారు.
ఒక్కోసారి ప్రతిఘటిస్తుంటాను
అయినప్పటికీ
వాళ్ల నిర్బంధానికి గురై
పుస్తక పఠన పదవీ విరమణ చేస్తుంటాను
ఒక్కోసారి
నాదృఢ దీక్షా సంకల్పబలం ముందు
వాళ్ళే తోక ముడుస్తుంటారు
అయినా ఒక్కో సమయంలో
ఓటమి ముందు చతికిలపడుతుంటాను
జయాపజయాలు
ఎవరికైనా అనివార్యమే కదా!